
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 223 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.10.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# అప్‌గ్రేడ్ అవ్వండి



అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని, సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ లాంటి కొత్త సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పోలీసు వ్యవస్థ తక్షణమే సాంకేతికంగా 'అప్‌గ్రేడ్' కావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసు శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'ఫ్యూచర్ రెడీ పోలీసింగ్' రిట్రీట్ 2026 ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథి పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తు సవాళ్లు, సాంకేతికత వినియోగం, చట్టాల మార్పు, సిబ్బంది హేతుబద్ధీకరణ తదితర కీలక అంశాలపై ఉన్నతాధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

నేరాల స్వరూపం మారింది..

ఒకప్పుడు రాష్ట్రంలో తీవ్రవాద సమస్య ఎక్కువగా ఉండేదని, దాన్ని ఎదుర్కొనేందుకు అప్పట్లో ఎస్ఐబీ, గ్రేహౌండ్స్, అవినీతి నియంత్రణకు ఏసీబీ తదితర వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నామని సీఎం గుర్తుచేశా రు. కానీ, ఇప్పుడు ప్రపంచంలో వచ్చిన మార్పులకు పాత వ్యవస్థలు, పాత పోలీస్ మాన్యువల్ సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. సైబర్ క్రైం, డ్రగ్స్ సరఫరా, డార్క్‌వెబ్‌సైట్ వంటి నేరాలను అరికట్టేందుకు డిజిటల్ ఎవిడెన్స్, సాంకేతిక నైపుణ్యంపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు.

కొత్త చట్టాలకు సీఎస్ కమిటీ

నార్కోటిక్స్, సైబర్ క్రైమ్‌ల కట్టడికి కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలను చట్టరూ పంలోకి తెచ్చే క్రమంలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాల మధ్య ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకు ండా చూసుకోవాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థా యి కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు.

మెగా డేటా సెంటర్.. సిబ్బంది రేషనలైజేషన్

ప్రస్తుతం చిన్న జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన పోలీసుల కేటాయింపులు జరగాల్సి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మానవ వనరుల సద్వినియోగంలో భాగంగా డీజీపీ తక్షణమే సిబ్బంది రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా ఆ సమాచారాన్ని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో నిక్షిప్తం చేసేలా ఒక 'మెగా డాటా సెంటర్'ను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ మహానగరం భవిష్యత్తు అవసరాల కోసం వచ్చే 25 ఏండ్లకు సరిపడా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని తెలిపారు.

పనితీరు ఆధారంగానే పోస్టింగ్‌లు.. 'మన్ కీ బాత్' వద్దు!

అధికారుల పనితీరు ఆధారంగా ఏ, బీ, సీ క్యాటగిరీలుగా వర్గీకరించి, ఆ డేటా ఆధారంగానే వారికి పోస్టింగ్‌లు ఇస్తున్నట్టు సీఎం వెల్లడించారు. ఉన్నతాధికారులు 'సూపర్ బాస్'లమనే ఫీలింగ్ పక్కనపెట్టి కింది స్థాయి సిబ్బందికి చేరువ కావాలన్నారు. పోలీసింగ్‌లో 'హ్యూమన్ టచ్' చాలా ముఖ్యమన్నారు. 'మన్ కీ బాత్'ను ఉద్దేశించి పరోక్షంగా ప్రస్తావిస్తూ.. అందులో చెప్పేది ఒక సైడే వినాల్సి ఉంటుందని, మనం చెప్పేది ఉండదని వ్యాఖ్యానించారు.

ప్రతి డిసెంబర్‌లో రిట్రీట్

పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు బడ్జెట్ కేటాయింపులు పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నిధులను లావిష్‌గా కాకుండా సక్రమంగా వాడాల్సిన బాధ్యతఅధికారులదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై ప్రతి ఏటా డిసెంబర్ లో ఈ రిట్రీట్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అంతకుముందు ఆరుగురుసీనియర్ ఐపీఎస్ అధికారుల నేతత్వంలో ఏర్పాటు చేసిన కమిటీలు చర్చించిన వివిధ అంశాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సంబంధిత అధికారులు వివరించారు. రెండు రోజులుగా జరిగిన ఈ రిట్రీట్ కార్యక్రమానికి రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, ఐపీఎస్ అధికారులు తమ క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులకు సూచనలు సలహాలు ఇస్తూ శాంతి భద్రతలను కాపాడుతూ నేరాల అదుపులో నూతన పోకడలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# రైతుల సొమ్ముతో 'రాహుల్ బంధు' పథకం



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: తెలంగాణ రైతులకివ్వాల్సిన సొమ్మును 'రాహుల్ బంధు' పేరుతో ఏడాదికి రూ.వెయ్యి కోట్లు తమ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి దోచిపెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రయివేటు మెంబర్ బిల్లును తీసుకొచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం మున్సిపల్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలు చట్టబద్ధత కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ప్రయివేటు మెంబర్ బిల్లుకు ఓటు వేయాల్సి వస్తుందని, ఎందుకంటే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చెప్పిన మాటనే తాము అసెంబ్లీలో చెప్తామని అన్నారు. ఈ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'రాహుల్ బంధు' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినట్టు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ 'రాహుల్ బంధు' పథకాన్ని రైతులకు ఇచ్చే రైతు బంధు నిధులతో మొదలుపెట్టారని, ఏడాదికి రూ.వెయ్యి కోట్లు రాహుల్ గాంధీకి ఇచ్చేలా పక్కాగా అమలు చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఇబ్బంది అయినా రూ.వేల కోట్లు పంపించేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే మూడుసార్లు రైతు బంధును ఎగ్గొట్టి.. ఈసారి కూడా ఎగనామం పెడుతున్నారని విమర్శించారు. ఇంకోవైపు సామంత రాజుగా వ్యవహరిస్తూ రాహుల్ గాంధీనికి కప్పం కట్టేందుకు పేదల భూములు లాక్కుని, వారి ఇండ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇండ్లను కూలగొట్టి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జిల్లా పార్టీ ఇన్‌చార్జీ తుల ఉమ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ వైస్ చైర్మెన్ దార్ల సందీప్, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, జిల్లానాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, చీటి నర్సింగరావు పాల్గొన్నారు.

# ముడుపు భూమారెడ్డి గారి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన కంది శ్రీనివాస రెడ్డి





అమృత్ తెలంగాణ తలమడుగు న్యూస్ తలమడుగు మండలం భరంపూర్ గ్రామ మాజీ డీసీసీబీ బ్యాంకు చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి తండ్రి ముడుపు భూమారెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు.. వారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి తెలిపారు.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల ఆలోచన విధానం మారాలి

## మాజీ న్యాయమూర్తి రాధారాణి సూచన







అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ సాంకేతిక పరంగా భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ మహిళల పట్ల ఇంకా వివక్ష తగ్గడం లేదని , ఇది చాలా బాధాకరమైన విషయమని తెలంగాణ హై కోర్ట్ మాజీ న్యాయమూర్తి, తెలంగాణ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్ రెస్సల్ కమిషన్ ప్రెసిడెంట్ జి. రాధారాణి ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను కనేటప్పుడు అడా, మగ ఇద్దరికీ సమానమైన భాగస్వామ్యం ఉన్నప్పుడు పిల్లల ఆలనా పాలన మాత్రం ఎందుకు మహిళపై వదిలేసుతున్నారని ఆమె ప్రశ్నించారు. ఇలా చెయ్యడం మహిళలకు సమాన ప్రాతినిధ్యం ఎక్కడి నుంచి లభిస్తుందని అన్నారు. ఇంటి పనులు చేసుకోడానికి అవసరమైతే దీర్ఘకాలిక సెలవులు ఇస్తామని గొప్పలు చెప్పుకుంటున్న కొన్ని సంస్థలు ఆ దీర్ఘకాలిక సెలవులు మగవాళ్లకు ఎందుకు వర్తింపచెయ్యరని ఆమె అన్నారు. పిల్లల ఆలనా , పాలన కేవలం మహిళలకు మాత్రమే పరిమితమా? పురుషులకు బాధ్యత లేదా? అని ఆమె ప్రశ్నించారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జి . రాధారాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషుల ఆలోచన విధానంలో మార్పు రావాలని సూచించారు. ఈరోజుల్లో ముప్పై ఏళ్ళు వచ్చినా ఆడపిల్లలు పెళ్లి చేసుకోవాలంటే భయపడుతున్నారని అన్నారు. ఆడపిల్లల్లో భయం పోగొట్టాలంటే పురుషులు భరోసా ఇవ్వాలని చెప్పారు. వరకట్న దురాచారాలు ఇంకా పెచ్చురిల్లిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలు కట్నం ఇచ్చి కూడా విడాకులు తీసుకునే సమయంలో మెయింటనెన్స్ కోసం అడుక్కునే పరిస్థితిలో ఉన్నామని చెప్పారు. భార్యకు మెయింటనెన్స్ ఇవ్వాల్సి వస్తుందని కొంతమంది పురుషులు తన ఉద్యోగాలను కూడా మానేస్తున్న సంఘటనలు ఉన్నాయని, మరికొంతమంది పురుషులు తమ ఆస్తులను తల్లిదండ్రుల పేరిట, లేదా అన్నదమ్ముల పేరుమీద బదిలీ చేస్తున్న సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయని చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళలు విడాకులు తీసుకుంటే భార్య నుంచి మెయింటనెన్స్ ఇప్పించాలని కోరుతున్న భర్తలు కూడా ఉన్నారని తెలిపారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు, సమన వారసత్వం , సమాన న్యాయం జరగడం లేదని ఆమె పేర్కొన్నారు. సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. స్త్రీలను తక్కువ చేసి చూసే ధోరణిలో మార్పు రావాలిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళా దినోత్సవ వేడుకలు మహిళలు కలసి జరుపుకోవడం కాదని, ఎలాంటి వేడుకలను పురుషులే ముందుండి నిర్వహించాలని అప్పుడే సమాన పరిస్థితులకు నాంది అని రాధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి హెచ్ బాలకృష్ణ, ట్రాన్స్ పోర్ట్ మాజీ కమిషనర్ సి ఎల్ ఎన్ గాంధీ, తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ కమిటీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్టు మసాదే లక్ష్మి నారాయణ, ట్రైకార్ మేనేజర్ పి ఉమారాణి, రచయిత్రి దాసోజు లలిత, బి ది చయింజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లావణ్య గుడెల్లి, డీబీఎఫ్ కార్యదర్శి శంకర్, వేముల జయంత్, ట్రేడ్ యూనియన్ నాయకుడు గొల్లపల్లి దయానంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ స్పెషలిస్ట్ మెగా ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను, చికిత్సలను ఆయన స్వయంగా పరిశీలించి సమీక్షించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సహాయంపై కలెక్టర్ ఆరా తీశారు. స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచి మెరుగైన చికిత్స అందిస్తున్నామని, మందుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు

ఈ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, స్పెషలిస్ట్ వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామస్తులుజల, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధిమహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా, శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా వివిధ వ్యాపార రంగాల్లో రాణిస్తున్నమహిళల ద్వారా ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా వైద్యారోగ్య, విద్యా, పోలీసు, అంగన్‌వాడీ రంగాల్లో మహిళలు అందిస్తున్న సేవలను కొనియాడారు. అంగన్‌వాడీ సూపర్వైజర్లు బాల్య వివాహాలను అరికట్టడంలో చూపుతున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు వారి ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయని వివరించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు మెరుగైన వైద్యం అందించడంపై దృష్టి సారించాలని, ముఖ్యంగా సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నిన్నటి నుండి ప్రారంభమైన HPV వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లాలోని 14 నుండి 15 ఏళ్ల బాలికలందరికీ విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న మిల్లెట్ యూనిట్లు, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ తయారీ, జూట్ బ్యాగుల తయారీ వంటి స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు రాణించడం సంతోషకరమని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న వివక్షను అరికట్టి, వారికి పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించినప్పుడే 'వికసిత భారత్' , 'తెలంగాణ రైజింగ్ 2047' కల సాకారమవుతుందని ఆకాంక్షించారు. మునిసిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇంటికే పరిమితం కాకుండా ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు.

తోటి మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికీ మనో ధైర్యాన్ని ఇస్తే మరింత ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణించి వివిధ అవార్డులు పొందిన పెందూర్ శాంత బాయి, కుమార బాగు బాయి, మర్సుకోల కళావతి, రామ బాయి ఆదివాసీ మహిళలను కలెక్టర్, మునిసిపల్ చైర్ పర్సన్ శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన మహళలకు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ బహుమతులను అందజేసి, సంతకాల సేకరణ బోర్డుపై ఆయన సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సి అభివృద్ధి అధికారి సునీతకుమారి, కలెక్టరేట్ ఏవో వర్ణ, మహిళా కౌన్సిలర్లు ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# కోర్టులలో ఉత్సాహంగా 2K రన్





కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 09: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రణాళిక' లో భాగంగా సోమవారం ఉదయం కోరుట్ల పట్టణంలో '2K రన్' ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక కృష్ణా మందిరం వద్ద ప్రారంభమైన ఈ పరుగులో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్లు, పురపాలక సంఘం సిబ్బంది, యువతీ యువకులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో శ్రమదానం నిర్వహించాలని, కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్లను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల వద్దే తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, మార్కెట్‌కు వెళ్లేటప్పుడు బట్ట సంచులను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.

# యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పిపుల్స్ డైరి,




అమృత్ తెలంగాణ మంచిర్యాల ప్రతినిధి భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సోమవారం నస్పూర్‌లోని సింగరేణి హైస్కూల్లో జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుకు రావాలని, తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ టాలెంట్ టేస్టులో కేజీబీవీ పాఠశాలకు చెందిన టీ. హారిక ప్రథమ స్థానం, ఆక్స్ఫర్డ్ హైస్కూల్‌కు చెందిన నిహారిక, తీగల్ పహాడ్‌కు చెందిన దివ్య ద్వితీయ స్థానం. ఉజ్వల హై స్కూల్‌కు చెందిన శ్రీరామ్ తృతీయ స్థానం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎంఈఓ పద్మజ, నస్పూర్ ఏఎస్ఐ శకుంతల, ట్రస్మా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేందర్, సింగరేణి స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి..

## నిర్మల్ అభివృద్ధికి సహకారం అందించాలి.......




మంత్రిని శాలువాతో సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్

నిర్మల్ జిల్లా మార్చి 9 అమృత్ తెలంగాణ సోమవారం రోజు హైదరాబాద్ లో రెవెన్యూ, గృహ నిర్మాణం ఽ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మర్యాదపూర్వకంగా కలిసారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ వైస్ చైర్మెన్ ఫహీం ఖురేషి,తో మంత్రిని కలిసి,అభివృద్ధిలో వెనుక బడుతున్న నిర్మల్ పట్టణానికి అధిక నిధులు కేటాయించి మీ వంతు సహకారం అందించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.వైస్ చైర్మన్ వెంట జిల్లా గ్రంధాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, కౌన్సిలర్ ఎస్పి రాజు ఉన్నారు.

# నేడు నిర్వహించనున్న ఛలో గన్ పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ..

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చాకటి లక్ష్మన్న,.....




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చాకటి లక్ష్మన్న

నిర్మల్ జిల్లా మార్చి 9 అమృత తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చాకేటి లస్మన్న, మాట్లాడుతూ మలి దశ తెలంగాణ ఉద్యమంలో మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్ స్ఫూర్తిగా తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చుకుందామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా నుండి పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఇచ్చోడ మండల ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఇచ్చోడ మండలంలో కేంద్రంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' పాల్గొని దరఖాస్తుదారుల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను సవివరంగా విన్న కలెక్టర్, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ స్థానిక తహసీల్దార్‌కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని రికార్డు గదిని క్షుణ్ణంగా పరిశీలించి, భూ రికార్డుల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పక్కాగా భద్రపరచాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో జాప్యం చేయరాదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు, ఇచ్చోడ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఓ ఎం. రవీందర్, వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# కోమటి కొండాపూర్ లో ఘనంగా కాకర్ల మల్లన్న జాతర.



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చి 09: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామంలో కాకర్ల మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం యాదవ సంగం ఆద్వర్యంలో అన్నప్రసాదం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్, గ్రామ ఉ పసర్పంచ్ రెబ్బస్ సాగర్ యాదవ్, వార్డు సభ్యులు రెబ్బస్ మధు యాదవ్, గట్టు సాయన్న, ముక్కెర రామాంజనేయులు, బోయపెల్లి దేవేందర్ మరియు యాదవ సంగ సభ్యులు పాల్గొని ఘనంగా నిర్వహించారు,మంగళవారం అగ్గి గుండాలు నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మొక్కులు చెల్లించుకోవలని పిలుపునిచ్చారు.

# మల్లాపూర్ మండలంలో జువ్వాడి అభివృద్ధి పనులు.

పలు గ్రామాల్లో మహిళా సంఘాల భవన నిర్మాణాలకు భూమి పూజ,
సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ..
గ్రామాల్లో బెల్ట్ షాపులు అరికట్టాలి,జువ్వాడి నరసింగరావు...





మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 9, కోరుట్ల నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు మల్లాపూర్ మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారు .వెంకట్రావుపేట్ ,మల్లాపూర్, వాల్గొండ,దాంరాజ్ పల్లి,మొగిలిపేట వంటి గ్రామాల్లో మహిళా సమైక్య భవన నిర్మాణాలకు భూమి పూజ చేయడంతో పాటు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు .కాంగ్రెస్ మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్ని రంగాల్లో వారు అభివృద్ధి చెందేలా ప్రోత్సాహం కల్పిస్తుందని అన్నారు.గ్రామాల్లో మహిళలు ఇందిరమ్మ చీరలు కట్టుకొని ఆయనకు స్వాగతం పలుకుతూ సన్మానించారు . మల్లాపూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల తీవ్రనష్టం జరిగిందని అధిక ధరలు వసూలు చేస్తున్నారని కల్తీ లిక్కర్ అమ్ముతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారని ,గ్రామాలనుండి మహిళలు వీటిని అరికట్టమని తనకు ఫోన్లు చేస్తున్నారని, ఈ గంజాయి మరియు బెల్ట్ షాప్ ల్లో దొరికే కల్తీ సారా వల్ల అనారోగ్యం పాలవ్వడమే కాకుండా యువత చెడుమార్గంలో నడిచే ప్రమాదం ఉందని,సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు సర్పంచ్ లు, గ్రామ పెద్దమనుషులు వీటిని అరికట్టే దిశగా అడుగులు వేయాలని మండిపడ్డారు. గ్రామాల్లో కుల సంఘాల నాయకులతో మాట్లాడి వారి సమస్యలు విని ,వాటిని త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలు మహిళా సంఘాలు , మండలస్థాయి నాయకులు,పలు గ్రామాల సర్పంచ్ లు,ఉపసర్పంచ్లు,వార్డు మెంబర్లు,అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

ఆలేరు టౌన్ : అమృత్ తెలంగాణ:ఆలేరు మండలం కేంద్ర బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సోమవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా జయశ్రీ,విద్యా శాఖ మంత్రిగా ఆకృతి,పంచాయతీ శాఖా మంత్రిగా వినోదిని, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గా భరత్ , ఎం. పీ.గా శ్రీరాం,విద్యా కమిషనర్ గా శ్రీవాణి, కలెక్టర్ గా నందిని, అడిషనల్ కలెక్టర్ గా సమ్రీ న్, జెడ్పీ చైర్మన్ గాయత్రి, ఆర్జేడీ గా మనోజ్, డీఈఓ గా అమృత ఇలా పలువురు విద్యార్థులు వివిధ అధికార పాత్రలను పోషించారు. ఉపాధ్యాయులుగా చరణ్, లాస్య, హరిప్రియ, వెంకటేష్, నవ్య, వరుణ్, రేచల్ , ఉమేష్, సంజయ్, అర్చన, మేఘన, భవాని, హారిక, శ్రీశాంత్, కిరణ్ కుమార్, కన్నా, దీపిక, అక్షర తదితరులు పాల్గొన్నారు. అధికారులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించిన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక ఆలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్.

ఆలయాల చోరీ కేసులను చేదించిన జైనథ్ పోలీసులు

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు నిందితులు దొంగలు అరెస్ట్

దొంగలలో ఇద్దరు మహిళలు, ఒక బాలుడు.

ఒక గ్రాము బంగారు పుస్తె, నగదు రూ.1000/-, రెండు కీప్యాడ్ మొబైల్ ఫోన్లు స్వాధీనం

నిందితుల పై ఐదు కేసులు నమోదు.

ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక ఆలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ను అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ యల్ జీవన్ రెడ్డి తెలిపారు.

వివరాలలో తేదీ 30.01.2026 రాత్రి సమయంలో జైనాథ్ దేవాలయంలో చోరీ ఘటన జరిగింది.

ఈ ఘటనపై జైనాథ్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.57/2026 U/sec 331(5), 305 BNS కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తేదీ 09.03.2026న జైనాథ్ ఎస్.ఐ పి. గౌతమ్ తన సిబ్బందితో కలిసి దీపాయిగూడ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారు. వారిని ఆపి విచారించగా పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో నిందితులు జైనాథ్, బేళా మరియు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన మొత్తం 5 చోరీ కేసుల్లో పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు.

దొంగతనాలు జరిగిన ఆలయాలు.

1. జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయంలో చోరీ, క్రైం నం. 24/2026 U/sec 331(5), 305 BNS -- పి.ఎస్ జైనాథ్ -- రూ. 1500/- చోరీ
2. ఆడ గ్రామం నందు శివాలయంలో జరిగిన చోరీ, క్రైం నం. 252/2025 U/sec 331(5), 305 BNS -- పి.ఎస్ జైనాథ్ -- రూ. 9000/- చోరీ.
3. సిర్సన్న హనుమాన్ ఆలయం నందు జరిగిన చోరీ, క్రైం నం. 35/2026 U/sec 331(5), 305 BNS -- పి.ఎస్ బేళా -- రూ. 4000/- చోరీ
4. కోటిలింగాల ఆలయం, కుంభజరి గ్రామం, క్రైం నం. 76/2026 U/sec 331(5), 305 BNS -- పి.ఎస్ ఆదిలాబాద్ రూరల్ -- రూ. 1000/- చోరీ 5. సదల్పూర్ బైరందేవ్ ఆలయం లో చోరీ, క్రైం నం. 62/2026 U/sec 331(5), 305 BNS -- పి.ఎస్ బేళా -- రూ. 500/- చోరీ


నిందితుల వివరాలు:

1) కొడాపా సురేందర్ S/o భీంరావు, వయస్సు 23 సంవత్సరాలు, నివాసం: డౌనా గ్రామం, సత్నాల మండలం.
2) కొడాపా అంజలి ఏ అయ్యుబాయి W/o సురేందర్, వయస్సు 19 సంవత్సరాలు, నివాసం: డౌనా గ్రామం, సత్నాల మండలం.
3) సిడామ్ మారూ ఏ మారుతి S/o లేతు, వయస్సు 43 సంవత్సరాలు, నివాసం: జున్నపాని గ్రామం, సత్నాల మండలం.
4) సిడామ్ జాడు బాయి W/o మారుతి, వయస్సు 41 సంవత్సరాలు, నివాసం: జున్నపాని గ్రామం, సత్నాల మండలం.
5) ఒక CCL ( ఒక బాల నేరస్థుడు).

నిందితులందరూ ఒకే కుటుంబానికి చెందినవారు కాగా, అందులో ఒకరు బాల నేరస్థుడు, ఇద్దరు మహిళలు ఉన్నారని తెలపడం జరిగింది.


నిందితుల వద్ద నుండి దొంగలించిన సొత్తుతో కొనుగోలు చేసిన ఒక గ్రాము బంగారు పుస్తె, నగదు రూ.1000/- మరియు రెండు కీప్యాడ్ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో జైనాథ్ సీఐ జి. శ్రావణ్, ఎస్.ఐ పి. గౌతమ్ మరియు బేల ఎస్ఐ ఎల్ ప్రవీణ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం నిందితులను అదుపులోకి తీసుకుని మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. ఈ కేసును సీసీటీవీ కెమెరాల ఆధారంగా చేయించడం జరిగిందని ప్రజలందరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ముందుకు రావాలని ఆదిలాబాద్ డిఎస్పి పిలుపునిచ్చారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!




చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన కేడీ!



అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సె ట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేషు మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎ క్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కోంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ ఒణుకు..బెణుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్ట్రం కాని రాష్ట్రం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపురాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి


చిరు కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి

సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్ గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.




# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!



ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com